# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 08 పేజీలు - 6 సోమవారం 02 డిసెంబర్ 2024


## కేంద్రంపై సిపిఐ(ఎం) నేత బివి. రాఘవులు సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై మార్క్సిస్టు పార్టీ(సిపిఐఎం) నేత బివి. రాఘవులు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో ప్రజా సమస్యలు చర్చకు రావడంలేదని అన్నారు. అదానీ కుంభకోణం, మణిపూర్ అల్లర్లపై కేంద్రం నోరు మెదపడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుపై అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. తక్షణమే అదానీ ముడుపుల అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జెపిసి) వేయాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర ఎన్నికలు ముగిశాక కూడా 55 లక్షల ఓట్లు పోలయ్యాయని, అది ఎలా సాధ్యమని ప్రశ్నించారు.అదానీ నుంచి జగన్ కు ముడుపులు అందాయనే ఆరోపణలు వచ్చినా జగన్ ను ఈడి ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. అదానీతో కుమ్మక్కైన ఎవరినీ వదలకూడదని అన్నారు. కమ్యూనిస్టుల పార్టీగా తాము నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటమన్నారు.






## సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తాం: రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:** రైతు భరోసాను కొనసాగిస్తామని ,. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వారి ఖాతాలలో వేస్తామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ,ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు.వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పుల మయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు.ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తు ందన్నారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరాలు 2లో



## 6 గ్యారంటీలు.. 66 మోసాలు

- మారింది పాలకులే గానీ పాలన కాదు
- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన
- హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలా..?
- 'ఛార్జిషీట్' విడుదల సందర్భంగా రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన కిషన్‌రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:**కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. 'కాంగ్రెస్ గ్యారంటీల గారడీ'.. 6 గ్యారంటీలు.. 66 మోసాలు పేరుతో బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేసింది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.గత సంవత్సరం కాలంగా మార్పు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్. తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి.. కాంగ్రెస్ కావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చి ఏడాది పూర్తి అయ్యింది. తెలంగాణ ప్రజలు గత సంవత్సరకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతో కంటే ఎక్కువ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నారు అని కిషన్ రెడ్డి విమర్శించారు.పాలకులు మారిన పాలనా విధానం మారలేదు అన్నట్టు.. తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఓటేశారు కానీ.. వివరాలు 2లో

## సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నడు

### - రేవంత్‌పై హరీశ్‌రావు మండిపాటు




**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:**ఏడాది కాంగ్రెస్ పాలన అన్ని రంగాల్లో విఫలమైందని,. ఈ సర్కారు ఉత్త బేకారు ఉన్నదని ప్రజలు అనుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.ఎవరు మెచ్చుకునే పరిస్థితి లేదు గనుక, ముఖ్యమంత్రి తన భుజం తానే తట్టుకుంటున్నాడని.. మాది సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నాడని విమర్శించారు.. ఈ మేరకు ఒక లేఖ ఆయన నేడు విడుదల చేసారు.నీది సుపరిపాలన అని ప్రజలు చెప్పాలని.. నువ్వు కాదు రేవంత్ రెడ్డి అన్నారు. నీ అపరిపక్వత నీ అసమర్థత, నీ ప్రతికూల వైఖరితో రాష్ట్రంలో నేడు అన్నిరంగాల్లో ప్రతికూల వాతావరణం నెలకొన్నదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మంచి ఆర్థిక వృద్ధితో రాష్ట్రాన్ని అప్పగిస్తే.. నీ రాక తర్వాత ఆశించిన మేరకు ఆర్థిక వృద్ధి రేటు పెరగలేదన్నారు. వృద్ధిరేటు పెంచే సత్తా లేదు.. సంపద పెంచలేక, ప్రజలకు పంచలేక నోటికి వచ్చినట్లు వాగుతున్నావంటూ మండిపడ్డారు.నెపం ప్రతిపక్షం వివరాలు 2లో



## తెలంగాణలో మూడు రోజులు వానలు..

- హెచ్చరించిన ఐఎండీ

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:**తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. హిందు మహాసముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను నేపథ్యంలో తమిళనాడుతో పాటు ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోనూ వర్షాలుపడుతాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తాయని అంచనా వచేసింది. సోమవారం నుంచి మంగళవారం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జిల్లాల్లో వానలుపడే అవకాశాలున్నాయని చెప్పింది. అలాగే ఈ నెల 4 వరకు తేలికపాటి జల్లులు పడే సూచనలున్నాయని పేర్కొంది.


## ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్...

### - ఏడుగురు మావోయిస్టులు మృతి



**తొలి అక్షరం/ములుగు:డిసెంబర్1:** ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌పై పోలీసులు అధికారిక ప్రకటన చేయలేదు.కాగా, మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35)తోపాటు అతని దళ సభ్యులు మృతిచెందారు. మృతిచెందినవారిలో ఏటూరునాగారం మహదేశ్‌పూర్ కార్యదర్శి ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు (43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్ (23) ఉన్నారు. ఘటనా స్థలంలో రెండు ఏకే 47 రైఫిల్స్, పెద్ద మొత్తం ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. 14 ఏండ్ల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద ఎన్‌కౌంటర్ కావడం విశేషం.

## డిసెంబర్ 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:**ఈ నెల 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉన్నది. అయితే ఈ సమావేశాల్లో.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అటకెక్కించడంపై ఆసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగట్టాలని నిర్ణయించింది.రైతు భరోసా విధివిధానాలపై అసెంబ్లీలో చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఉదయం ఒక ప్రకటన చేశారు. కులగణన వివరాలపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలన తనకు సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామని ప్రకటించారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం !

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:**టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమితులైన బుర్రా వెంకటేశం ఆదివారం ముఖ్యమంత్రితో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తనపై నమ్మకముంచి ప్రతిష్టాత్మకమైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా ఎంపిక చేసిన సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ నియామకాలు, ప్రభుత్వం గతంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు సంబంధించి బుర్రాకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.



## 6 గ్యారంటీలు.. 66 మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ గ్యారంటీల గారడీనీ ఏడాదిలోనే తెలుసుకున్నారు అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.తెలంగాణ మొత్తం కాంగ్రెస్ గ్యారంటీల గారడి.. 6 అబద్ధాలు.. 66 మోసాల పేరిట ప్రజలను బీజేపీ పార్టీ చైతన్యం చేయనుంది. గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో బీజేపి పార్టీ ఎండగడుతుంది అని కిషన్ రెడ్డి తెలిపారు.గత ఏడాది డిసెంబర్ 9న అందరికీ రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది కానీ.. ఏడాది గడిచినా రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పాన కాంగ్రెస్.. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా రైతు భరోసా ఇవ్వలేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు.ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. పదేళ్లపాటు నియంతృత్వపాలన, కుటుంబ పాలన, అవినీతి పాలన సాగిందని విమర్శించారు.నిరంకుశ, అవినీతి పాలనను పదేళ్ల తర్వాత ప్రజలు గద్దె దించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడాలేదని కిషన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, బీజేపీ ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, రామారావు పాటిల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాల్వాయి హరీశ్, పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ నేతుల పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా..



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:** మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ కవిత ఆయన భార్య పద్మావతి, కుమారుడు రాహుల్‌ను కలిశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.గతంలో తమ కూమార్తె ప్రియాంక వైద్య విద్య అభ్యసించడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం చేసిన విషయాన్ని గుర్తు చేసిన పద్మావతి చేసుకొని.. కృతజ్ఞతలు తెలిపారు. ఇదే తరహాలో భవిష్యత్తులోనూ బీఆర్ఎస్ పోలీస్ కిష్టయ్య కుటుంబానికి దన్నుగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబాలను కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కవిత వెంట టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ తనోబా ఉన్నారు.

## నేను ఎక్కడికి పారిపోలే.. హైదరాబాద్‌లోనే డెన్‌లో ఉన్నా

- పోలీసులు ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చా
- నా సమాధానంపై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తా
- అరెస్ట్ చేస్తారన్న సమాచారంతోనే
- హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశా
- మరోసారి రామ్‌గోపాల్ వర్మ స్పందన

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్1:** ఏపీలో వివిధ చోట్ల తనపై నమోదైన కేసులపై ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మరోసారి స్పందించారు. ఆదివారం ఆయన ఓ మీడియా చానల్‌తో మాట్లాడుతూ తనపై ఐదు కేసులు పెట్టడం వెనక కుట్ర ఉందని ఆరోపించారు. తన ట్వీట్ల వెనక రాజకీయ దురుద్దేశం లేదని, కేవలం ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకే ట్వీట్లు పెట్టానన్నారు. తాను పోలీసులకు భయపడి ఎక్కడికి పారిపోలేదని, హైదరాబా ద్‌లోని డెన్‌లోనే ఉన్నానన్న రామ్‌గోపాల్‌వర్మ, అరెస్ట్ చేస్తారన్న సమాచారంతోనే హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశానని వెల్లడించారు.పోలీసులు ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చానని, తన సమాధానంపై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. కాగా, ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను కించపరిచేలా సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారన్న అభియోగాలపై రామ్‌గోపాల్‌వర్మపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. టిడిపి నేతల ఫిర్యాదు మేరకు వివిధ స్టేషన్లలో రామ్‌గోపాల్‌వర్మపై పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు.ఇందులో భాగంగానే విచారణకు హాజరు కావాలని ఒంగోలు పోలీసులు రామ్‌గోపాల్ వర్మకి రెండు సార్లు నోటీసులు పంపారు. వ్యక్తిగత కారణాల వల్ల పోలీసుల విచారణకు రెండుసార్లు రామ్‌గోపాల్‌వర్మ డుమ్మా కొట్టారు. దీంతో రామ్‌గోపాల్‌వర్మను అదుపులోకి తీసుకునేందుకు ఎపి పోలీసులు నేరుగా హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వచ్చారు. ఆ సమయంలో రామ్‌గోపాల్ వర్మ ఇంట్లో లేకపోకపోవడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూసి చేసేదేమి లేక పోలీసులు వెనుదిరిగారు.

# సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తాం: రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం సవాల్ విసిరారు.తెలంగాణను అప్పుల్లో ముంచారు.రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు.ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. 2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.రైతు భరోసాను కొనసాగిస్తాం..''రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం.అని చెప్పారు రేవంత్.

# సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నడు

(మొదటి పేజీ తరువాయి)

మీదకు నెట్టుతున్నావని.. ఆడరాక మద్దెల ఓడు అనే సామెతకు నీ మాటల్ని మించిన నిదర్శనం లేదంటూ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఆదాయం పెంచే సత్తా లేదని.. ఇచ్చిన హామీలు అమలు చేసే చిత్తుశుద్ధి, ప్రజలకు వాస్తవం చెప్పే దమ్ము లేదని విమర్శించారు.కాంగ్రెస్ పాలన ఎట్లుందంటే.. ముందు దగా, వెనుక దగా, కుడి ఎడమల దగా దగా అన్న శ్రీశ్రీ కవితలా ఉందన్నారు. రూ.7లక్షలకోట్ల అప్పు అని ఏడాది కాలం నుంచి చెప్పిన అబద్ధం మళ్లీ మళ్లీ చెబుతున్నారంటూ ఫైర్ అయ్యారు. అబద్ధాలు ప్రచారం చేస్తే గోబెల్స్ ప్రచారం అంటారని.. గోబెల్స్‌ని మించిన రేబెల్స్ ప్రచారం నీది అంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం దాచిందని అసత్య ప్రచారం చేస్తున్నావని.. ప్రభుత్వం అట్ల దాచే అవకాశమే ఉండదు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు.అప్పులు బహిరంగ రహస్యమేనని.. గణాంకాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉంటాయన్నారు. ప్రతీ ఏటా అసెంబ్లీలో ప్రవేశపెట్టే కాగ్ నివేదికల్లో ఉంటాయన్నారు. ఆ నాడు సీఎల్పీ లీడర్‌గా ఉన్న భట్టి విక్రమార్కకు రాష్ట్ర అప్పులు ఎంతో, ఆదాయం ఎంతో తెలియదా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న మొత్తం అప్పు రూ.4,26,499 కోట్లు అని అసెంబ్లీ వేదికగా లెక్కలతో సహా నిరూపించానన్నారు. ఇప్పటికీ అదే సవాల్ చేస్తున్నానన్నారు. నా వాదనలో సత్యం ఉందని.. సత్యాన్ని ఎదుర్కొనే శక్తి నీకు లేదని.. ఆర్థిక మంత్రికి లేదన్నారు.తోచిన అబద్ధమల్లా చెప్పి ప్రజల్ని తొవ్వ తప్పిద్దామనే తొండి బుద్ధి మీది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఛానల్ వేదికగా కూర్చుందామని.. ఏ ఆర్థిక నిపుణులతో కూర్చుందామో చెప్పు.. తప్పించుకోవద్దన్నారు. నీపేరే ఎగవేతల రేవంత్ రెడ్డి అని.. రైతుబంధును ఎవరు ఎగ్గొట్టారో ప్రజలకు తెలియదా? అంటూ ప్రశ్నించారు. ప్రజల విజ్ఞత మీద నీకు చాలా తక్కువ అభిప్రాయం ఉందన్నారు. మోసం చేసుడు నీకలవాటు, మోస పోవుడు ప్రజలకు అలవాటు అనే కదా నీ నమ్మకం అంటూ తీవ్రంగా స్పందించారు.గత ఎన్నికలకు ముందు రైతుబంధు కోసం 7,200 కోట్ల నిధులు సిద్ధం చేసి రైతుల ఖాతాల్లో వేసేందుకు ఎన్నికల కమిషన్ పర్మిషన్ తీసుకున్నామని.. తెల్లవారితే ఖాతాల్లో వేస్తామని తొర్రూరు సభలో స్వయంగా నేనే ప్రకటించానన్నారు. రైతుబంధు ఖాతాల్లో పడితే నీకు ఓట్లు డబ్బాలో పడవని భయమై, దుర్మార్గంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు ఆపింది నువ్వేనన్నారు. నోటికి కాడికి వచ్చిన బుక్కను ఎగ్గొట్టిన పాపాత్ముడివి నువ్వు అంటూ మండిపడ్డారు.ఇప్పుడైతే రూ.10వేలు, మేమొస్తే రూ.15వేలు అని రైతులను ఊరించి, నమ్మించి ఓట్లు కొల్లగొట్టిన ఘరానా మోసగాడివి నువ్వు అంటూ ఘాటుగా స్పందించారు.పార్లమెంట్ ఎన్నికల ముందు మేము నిలదీస్తే విధిలేక మేము సిద్ధం చేసిన నిధులతో రైతుల ఖాతాల్లో 5వేలే వేశామని.. 7500 ఎందుకు వేయలేదంటూ నిలదీశారు. నిజాయతీ ఉంటే సమాధానం చెప్పాలనన్నారు.మొన్న వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టినవని.. రైతుబంధును ఆపింది నువ్వు, లేని ఆశలు రేపింది నువ్వు, తీరా అధికారంలోకి వచ్చి ఎగవేసింది నువ్వు.. ఎగ్గొట్టింది మేమా నువ్వా? అంటూ ఫైర్ అయ్యారు. అబద్దానికి అంగీ లాగు వేస్తే అచ్చం రేవంత్ రెడ్డి లెక్కనే ఉంటదని ప్రజలు అనుకుంటున్నారన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు కరోనా వచ్చి రాష్ట్ర పరిస్థితి అతలాకుతలం అయిపోయినా కేసీఆర్ రైతు బంధును ఆపలేదని గుర్తు చేశారు.మా హయాంలో మొత్తం 11 విడతల్లో రూ.72,815 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసిన రైతు బాంధవుడు కేసీఆర్ అన్నారు. ఆరు నూరైనా రైతు బంధు ఆపని కేసీఆర్ ఎక్కడా? ఏడాదిలోనే చేతులెత్తేసిన నువ్వెక్కడ ? కేసీఆర్ పేరు ఉచ్చరించే నైతికత కూడా నీకు లేదన్నారు.నీకు దమ్ముంటే, రైతుల మీద నిజమైన ప్రేమ ఉంటే.. నీది నిజమైన ప్రజాపాలనే అయితే సంపూర్ణ రుణమాఫీతో పాటు, వరంగల్ డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు.అప్పుడు చెయ్యి రైతు పండుగను.. అప్పుడు నీ పరిపాలన విజయోత్సవాలు చేయి అంటూ హితవు పలికారు. ౧ పైన పటారం లోన లొటారం, నీ పాలనంత డంబాచారం.. ఆ డంబాచారంలో భాగమే రైతు పండుగ, విజయోత్సవాలన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతుబంధును ఆపిన విషయం, అధికారంలోకి వస్తే 15వేలు ఇస్తామని చెప్పిన విషయం.. నీకు గుర్తులేకపోవచ్చు రేవంత్ రెడ్డి. ఆ ఫిర్యాదు కాపీ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను, మీరు మాట్లాడిన వీడియోను పంపుతున్నా చూడాలన్నారు.

# ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం ...పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

**తొలి అక్షరం/పెద్దపల్లి: డిసెంబర్1:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు.డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100 శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని ఆదేశించారు.సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా



కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు.సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లతో 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు.కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

**సన్నాలకు బోనస్ తో రైతుల్లో ఆనందం: మంత్రి శ్రీధర్ బాబు** సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలన్నారు.చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలన్నారు.

**నాణ్యమైన భోజనం అందేల చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో కలెక్టర్ల తో పాటు ఉన్నతాధికారులు సందర్శించి నాణ్యమైన భోజనం అందేలా చూడాలి. మెస్ చార్జీలను గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని, రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్నను, కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హీరో శ్రీకాంత్

**తొలి అక్షరం/కరీంనగర్: డిసెంబర్1:** ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ ఆదివారం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని, కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ తొలిసారి వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నానని ఆయన తెలిపారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ లో తన కుమారుడు రోషన్ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలిపారు.



## మాలల సింహగర్జన బహిరంగ సభకు వెళ్లిన మాల మహానాడు జిల్లా శ్రేణులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో, తొర్రూర్ ప్రతినిధి(సాంబ), డిసెంబర్1:** మాలల సింహగర్జన బహిరంగ సభకు ఆదివారం మాలమహానాడు మహబూబాబాద్ జిల్లా శ్రేణులు భారీగా బయలుదేరి వెళ్లారు. తొర్రూర్ అంబేద్కర్ సెంటర్ లో మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా మాలమహానాడు అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్, రాష్ట్ర నాయకులు గుండాల బిక్షం,మాల జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎనమాల రాకేష్,తొర్రూర్ టౌన్ అధ్యక్షులు గార అనిల్,జిల్లా మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ కృష్ణయ్య వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/గణపురం:** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు స్వరాష్ట్ర సాధనలో ఆత్మ బలిదానం చేసుకున్న తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చాడ కిష్ట స్వామి గణపురం మత్స్యశాఖ చైర్మన్ మలవేణి రాజు మాజీ చైర్మన్ మునిగాల రమేష్ మత్స్యశాఖ కార్యదర్శి కొంతం గణపతి ముదిరాజ్ నాయకులు పరిషబోయిన రాజయ్య బోళ్ల బాలకృష్ణ ఒద్దుల రాందాసు తేలు రామ్ చందర్ పెండ్యాల రవి బోళ్ల లింగయ్య లు పాల్గొన్నారు.

## కోటగుళ్ళులో కలెక్టర్ సతీమణి పూజలు




**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆదివారం అమావాస్య సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి కాత్యాయని వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కలెక్టర్ సతీమణి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. కాకతీయులు నిర్మించిన గణపేశ్వరాలయం కోటగుళ్లు శిల్ప సంపద ఎంతో అద్భుతంగా ఉందని ఆమె అన్నారు. అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఛలో మాల సింహ గర్జనకు బయలు దేరిన నెక్కొండ మండల మాలలు

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి ఛలో మాల సింహం గర్జనకు బయలుదేరిన నెక్కొండ మండల మాలలు హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ హైదరాబాదులో నిర్వహించే ఛలో మాలల సింహ గర్జన కు బయలుదేరిన నెక్కొండలోని మాల ప్రజలు వివిధ నాయకులు బక్కి అశోక్,కారు కరుణాకర్,కంచరదాసు రాజు, రమేష్ లు పాల్గొన్నారు.



## లింగాల దివ్యను సన్మానం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు

**• దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 01:** దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ అన్నారు. ఆదివారం అమ్మపురం గ్రామంలో లింగాల దివ్య,తల్లిదండ్రులు శంకర్, రేణుక,దంపతులకు జన్మించిన దివ్యను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్,టీం సభ్యులు కలిసి వారి స్వగృహంలో సన్మానించి స్వీట్ తినిపించడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ. డిఆర్ఎస్ కాలేజీ పత్తేపురంలో డీఈడీ పూర్తి చేసి తర్వాత కోచింగ్ తీసుకొని ఏఆర్ కానిస్టేబుల్ గా 2023 ఎగ్జామినేషన్లో ఉత్తీర్ణత సాధించింది 2024లో ఫిబ్రవరిలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అవడంతో పాటు ట్రైనింగ్ కూడా కంప్లీట్ చేసుకుని ఉద్యోగాలలో పనిచేస్తున్న దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వరరావు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్వేత, జాయింట్ సెక్రెటరీ మడిపిద్ధి సంధ్య,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు దేశాభివృద్ధి లో రైతుల పాత్ర,"నీవే సీఎం ఐతే " అనే అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించడం




జరిగింది. 6, 7 వ,తగతుల విభాగంలో తెలంగాణ గురుకుల పాఠశాలకు చెందిన లక్ష్మి ప్రసన్న ప్రధమ స్థానము కస్తూర్బా పాఠశాల కు చెందిన దేవిశ్రీ ద్వితీయ స్థానము, 8 నుండి 10వ తరగతి విభాగంలో తెలంగాణ గురుకుల పాఠశాల కు చెందిన హాసిని ప్రధమ స్థానం. నెక్కొండ జడ్పీ స్కూలుకు చెందిన రాంచరణ్ చారి ద్వితీయ స్థానం సాధించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రత్నమాల నెక్కొండ హై స్కూలు హెడ్ మాస్టర్ రంగారావు మరియు ఉపాధ్యాయులు ఐలయ్య, మరియు భావన లు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ మృతికి కారణమైనయోధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై చర్యలేవి

**• ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోగిల జితేందర్**



**తొలి అక్షరం/గణపురం:** స్టాఫ్ నర్స్ మూర్తికి కారణమైన యోధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై చర్యలేవి అని ధర్మ సమాజ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోగిల జితేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ... జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి కృష్ణ కాలికి చెందిన అప్సర బి యోధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తుంది. శనివారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం డ్యూటీ కి వచ్చినా ఆమె శనివారం తెల్లవారు సరికి మృతి చెందిందని హాస్పటల్ సిబ్బంది తమ కుటుంబీకులకి సమాచారం అందించారు. ఆమె మృతదేహాన్ని పరిశీలించిన తల్లిదండ్రులు ఆమె శరీరంపై గాయాలు ఉన్నాయని హాస్పటల్లో ఏదో జరిగిందని ఆమె మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేశారు. ఆమె మృతి చెంది 48 గంటలు గడుస్తున్నా ఇప్పటివరకు డిఎంహెచ్వో జిల్లా కలెక్టర్ స్పందించకుండా నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామని, యోధ హాస్పిటల్ యాజమాన్యం పై త్వరితగతిన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి 25 లక్షలు ప్రకటించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొగిల జితేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలందిచాలి

**• కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 01:** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించి మన్ననలు పొందాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. తాజాగా డీఎస్సీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కొలువులు సాధించిన పలువురుని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని హరిపిరాల గ్రామంలో సత్కరించారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన మాచర్ల మమత, కోట తేజస్విని, వల్లపు స్రవంతి, గుండ్ల అనుష, కూరపాటి అనిత,పోతుకునూరి వినోద్ కుమార్, అనబత్తుల సందీప్, గుండ్ల మురళి లను శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ... సమాజంలో అన్ని రంగాల్లో స్థిరపడే వారికి ఉపాధ్యాయ రంగమే కీలకమని తెలిపారు. సమాజం సన్మార్గంలో నడవడానికి ఈ రంగం దోహదపడుతుందన్నారు. పేద బిడ్డలకు ఉత్తమ విద్య అందించి వారిని అత్తమ్మ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేయడానికి ఒక వరమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు వల్లపు యాకందర్, నాయకులు గద్దల మధు, గద్దల వెంకటేష్, రావుల రణధీర్ రెడ్డి, బొంపల్లి రాము, చిన్న అబ్బయ్య, సారయ్య, కె. రమేష్, బుద్ధారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో బాలికలకు శానిటరీ నాప్కిన్స్ అందించిన తొర్రూర్ టీచర్స్ క్లబ్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), డిసెంబర్1:** వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో (కేజీబీవీలో) విద్యార్థులకు అవగాహన సమావేశం టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చింతల సురేష్ మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రజలందరికీ కూడా ఎయిడ్స్ పట్ల



అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్సును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ సేవే మార్గం-సేవే లక్ష్యంగా పనిచేస్తుందని దానిలో భాగంగా కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బాలికలకు శానిటరీ నాప్కిన్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్, కోశాధికారి ఎద్దు వెంకన్న,పూర్వ అధ్యక్షులు డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ రాయిపెల్లి యాకయ్య,క్లబ్ ప్రతినిధులు ఇల్లందుల శ్రీనివాస్,బాతుక బుచ్చిరామయ్య, కొలుపుల శ్రీనివాస్,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మనెమ్మ,సబిత, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎంఎండియూ నూతన కమిటీని అభినందించిన మాజీ జడ్పీటీసీ ఎం.శ్రీనివాస్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో, తొర్రూర్ ప్రతినిధి(సాంబ),డిసెంబర్1:** గత 30 ఏళ్లుగా తొర్రూర్ డివిజన్ పరిధిలో మోటారు యజమానులు డ్రైవర్లు యూనియన్ ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారు. దాదాపుగా 200 మంది సభ్యులున్న ఈ యూనియన్ ప్రజలకు అందుబాటులో సేవలందిస్తున్నారు. రాజకీయ పార్టీలకతీతంగా అన్నివర్గాల ప్రజలుకి అందుబాటులో ఉన్న యూనియన్ నూతన కమిటీని ఏర్పాటు చేసుకొన్న సందర్భంగా మాజీ జడ్పీటీసి శ్రీనివాస్,మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస రావు అభినందించారు. మోటారు యజమానులు డ్రైవర్లు యూనియన్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా మునుకుంట్ల యాకయ్య, అధ్యక్షులుగా జిలుకర దామోదర్, ఉపాధ్యక్షులుగా పొన్నం సంపతు,కోట్ల యాకయ్య, ప్రధాన కార్య దర్శి బోయిన మల్లేష్,కార్యదర్శి మేకల వెంకన్న,కోశాధికారి పెద్దగాని సమ్మయ్య,కార్యవర్గ సభ్యులు, జలగం అశోకు,ఏపూరి నాగరాజు,వడ్లకొండ కుమారు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ మాజీ అధ్యక్షులు వడ్లకొండ కుమార్,భూసాని శ్రీశైలం,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 01:** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఆదివారంపూర్వ విద్యార్థు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకొని పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనకు స్థానిక ఉన్నత పాఠశాల వేదికగా మారింది. చిన్నతనంలో ఆడి పాడిన క్షణాలను గుర్తుకు తెచ్చుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పదవ తరగతి 2002-2003 పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని ఆనందంగా గడిపారు. విద్యను నేర్పించిన గురువులను నర్సింహులపేట ఉపాధ్యాయులు రాంమోహన్ రావు సునీళ్ళ శ్రీనివాస్ మల్లారెడ్డి సార్ సోమిరెడ్డి యల్లా రెడ్డి .రవిశంకర్ రామచంద్రమూర్తి విష్ణువర్ధన్ రావు .శ్రీనివాస్ బుచ్చిరెడ్డి అన్వర్. ఇరగానిబిక్షం ఇద్దయ్య అటెండర్సాల్వతోఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 21ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హొదాను మరచి రారా పోరా అంటూ పగలంతా ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అందరూ కలిసి నిర్ణయించుకున్నారుఈ కార్యక్రమంలో 10 క్లాస్ బ్యాచ్ విద్యార్థులు బండి రమేష్,చిట్యాల నరేష్, ఆకుతోట నర్సయ్య, కడుదుల నమ్మయ్య, దాసరోజు శేషుకుమార్, భూక్యా రవి, బినంపల్లి రమేష్, రవి కుమార్, కరుణ, స్వాతి, స్రవంతి,హస్మాన్ పాషా, యాకుబ్ పాషా, చంద్రశేఖర్, రామాచారి, రాకేష్ రెడ్డి, అశోక్, రాంమూర్తి పాల్గొన్నారు.

# జీవితాలను మార్చే ఆయుధం విద్యే..!!

● జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్..





**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 01:** జీవితాలను మార్చే ఆయుధం విద్యేకే ఉంటుందని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్, ఆదివారం నెల్లికుదురు మండలంలొని కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయమును లిజాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థుల జీవితాలను మార్చే ఒకే ఒక ఆయుధం విద్య అలాంటి విద్యను అధించడంలో టీచర్స్ అందరు కూడా భాగస్వాములు రావాలని విద్యార్థులందరూ కూడా విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను ఆచరిస్తూ అభ్యసించాలని విద్యార్థులకు విశా నిర్దేశం చేశారు.పాఠశాల విద్యార్థుల కు అందుతున్న వసతులపై ఆరాతీశారు.నాణ్యమైన ఆహారం అందించాలని విద్యార్థుల ను కన్న బిడ్డలవే చూసుకోవాలని,సూచించారు.విద్యార్థులకు అందుతున్న అహారం పై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ మండల పార్టీ అధ్యక్షుడు భవాని ప్రసాద్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేస్తున్న గునిగంటి కమలాకర్

● ప్రతి క్రీడాకారుడు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి







**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 01:** మహబూబాద్ సూపర్ లింగ్ సీజన్ 2 కి చిన్నగూడూరు మండలం నుంచి ఆటలాడుతున్న మండల యువకులకు డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్లి టీషర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌతం, మనోజ్, మురళి, రాకేష్, శ్రీకాంత్, యాసీన్, ప్రకాష్,సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాడు మొక్కలు.. నేడు వృక్షాలు

● హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న




**తొలి అక్షర/రాష్ట్ర బ్యూరో(సాంబ),డిసెంబర్1:** జిల్లా కేంద్రంలో ఇందిరా నగర్ కు చెందిన దైద వెంకన్న ప్రజా హృదయం స్వచ్ఛంధ సంస్థను స్థాపించి పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసి రాబోయే భావితరాల కోసం ఎన్నో కష్టాలను అదిగా మించి తన పిల్లలను ప్రభుత్వ పాటశాలలోనే చదివిస్తూ.16 సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటుకుంటు నాటిన మొక్కల రక్షణ కోసం ట్రీ గార్డులు పెట్టి.నీరు పోస్తూ బ్రతికించి ఇప్పటి వరకు 16 లక్షలకు పైగా మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా చేశారు. దినిలో భాగమే ఈ వృక్షాలు పాత కలెక్టర్ ఆఫీస్. ఇందిరా నగర్ ఇండ్లల్లో కు వెళ్ళుతే రోడ్ల కు ఇరు వైపులా ఒక వెయ్యి వృక్షాలు దర్శనం ఇస్తాయి. తను చేస్తున్న కృషికి వెంకన్నను అదర్షంగా తీసుకుని ఎంతో మంది మొక్కలు నాటుతున్నారు. అలాగే చేసిన సేవలకు ప్రభుత్వంతో పాటు. ఎంతో మంది ప్రముఖులు. సంస్థలు వెంకన్నను సత్కరించారు.

# తెలంగాణ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 01:** తొర్రూర్ మండలంలోని చెర్లపాలెం గ్రామ తెలంగాణ ఆటో యూనియన్ నూతన కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చెర్లపాలెం గ్రామ సిఐటియు అనుబంధ సంఘమైన తెలంగాణ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా చెవుల మహేష్, ఉపాధ్యక్షుడిగా ఎండి యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా పెద్దబోయిన శ్రీను, కోశాధికారిగా చిట్టిమల్ల వెంకన్న, గౌరవ అధ్యక్షుడిగా ధర్మారపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ధర్మారపు యాకూబ్, ముఖ్య సలహాదారులు కే రామచంద్రారెడ్డి, ధర్మారపు వీరస్వామి, ధర్మారపు సుధాకర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని తెలుపుతూ ఈ పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. యూనియన్ లోని సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు.ధర్మారపు శ్రీనివాస్,దాసరి సంపత్, పులుగుజ్జా రామచందర్, షేక్ సయ్యద్,బన్నీ,అశోక్, శ్రావణ్, సూరి, మహేందర్, శ్రీను, ఆనంద్, చంద్రశేఖర్, సింగారపు యాకయ్య, సముద్రాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ నాయక్‌కు ఘన సన్మానం..

● మా నాయకుడు మాకు కావాలి: గ్రామ బిజేపి అధ్యక్షులు యాకి రెడ్డి..



**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 01:** జాతీయ ఎస్టీ కమిషన్ హెూదాల్లో కమిషన్ విచ్చేసిన జాటోత్ హుస్సేన్ నాయక్ కు స్వాగతం పలికినారు . మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ అధ్యక్షులు రాస యాకిరెడ్డీ ఆధ్వర్యంలో అది వారం మండలంలోని కస్తూరిబా పాఠశాలను సందర్శించి సందర్భంలో మా నాయకుడు మాకు కావాలి. అభిమానంతో దుశ్శాలువాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తాళ్లప్పెల్లి సాగర్, శక్తి కేంద్రీ ఇంచార్జ్ ఆర్ఎస్ సుధాకర్ , సట్ల సట్ల సంతోష్ నెల్లికుదురు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు షాక్.. భారీగా పెరిగిన కోడిగుడ్ల ధరలు..




**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 01:** సామాన్యులకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. కోడిగుడ్ల ధరలు మరింత పెరిగాయి. దేశవ్యాప్తంగా కోడి గుడ్ల ధరలు విపరీతంగా పెరిగాయి. హెూల్ సేల్ మార్కెట్లలో ధర రూ. 6,50గా NECC ఖరారు చేసింది. దీంతో రిటైల్ మార్కెట్లలో రూ. 7 నుంచి 8 రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది. చలికాలంలో గుడ్డు ధరలు పెరగడం చాలా కామన్.దానికి గల కారణం చలికాలంలో గుడ్డు వినియోగం పెరుగుతోంది. క్రిస్మస్, న్యూ ఇయర్ కోసం కేకుల తయారీలో కోడి గుడ్లను వాడడం వల్ల రేట్లు పెరిగినట్లుగా తెలుస్తోంది. ముందు ముందు కోడిగుడ్ల ధరలు మరింత పెరగవచ్చని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో సామాన్యులు షాక్ అవుతున్నారు.దీనికి తోడు మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు చాలా కష్టమని ఇప్పటికే చాలా అప్పులు తెచ్చి పెడుతున్నామని మహిళలు ఆరోపిస్తున్నారు


# వైద్య ఉపాధి ఇల్లు భూమి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**తొలి అక్షరం/నరసింహులపేట డిసెంబర్ 01:** ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా"విశారదన్ మహారాజ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ మరియు మండల తహసీల్దార్ "విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి" అనే ఈ 5 డిమాండ్ లను ప్రజలకు ఉచితంగా అందించాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రానందున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో 3రోజుల రిలే నిరాహారదీక్ష దీక్షలు సోమవారం ప్రారంభమవుతాయని చెప్పాడుతున్నామని దీనికి BC, SC, ST & ప్రజాస్వామిక వాదులు పాల్గొని ఉజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య మహారాజ్ గారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీకాంత్ మహారాజ్ జిల్లా నాయకులు రాంపాక సుధాకర్ మహారాజ్, హెచ్చు రాజేష్ కుమార్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అస్లాం సార్ ఇక లేరు..!!

**● సీనియర్ జర్నలిస్ట్ అస్లాం సార్ గుండె పోటుతో మరణం ● దిగ్భ్రాంతి చెందిన మండల ప్రజలు, పలువురు రాజకీయ వేత్తలు, సామాజిక కార్యకర్తలు నివాళులు**








**తొలి అక్షరం/నెల్లికుదు, డిసెంబర్ 01:** ఆత్మీయత అనుమానానికి మంచికి మారుపేరు అస్లాం ఫాష సార్ ఇకలేరు. ఆయన మరణం మండలంలోని జర్నలిస్ట్, రాజకీయ నాయకులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఒకేసారి గుండెపోటు మరణించిన మహమ్మద్ అస్లాం సార్ మరణాన్ని జీర్ణించుకోలేని రాజకీయ నాయకులు. పలువురు సామాజిక కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను మండల ప్రజలు స్మరించుకుంటూ అర్పించారు. అస్లాం సార్ పత్రిక రంగంలో గత నాలుగు దశాబ్ద కాలం పాటు వివిధ పత్రిక రంగంలో లేని సేవలు చేసి మండల ప్రజల మనల్ని పొందారు. ఆయన మంచిది మారుపేరుగా మండల ప్రజల ఆప్యాయత అనురాగాలు చురకొన్నారు.తొలుత ప్రైవేట్ పాఠశాలలో హిందీ పండిట్ గా సేవలు కొనసాగించి, మండల వ్యాప్తంగా శిశ్యులను సంపాదించుకున్న అస్లాం సార్ కే దక్కిందని, ఆయన మరణాన్ని జీర్ణించుకోలేని రాజకీయ నాయకులు సామాజిక కార్యకర్తలు ఆ దేహాన్ని కి నివాళు లర్పించారు. అస్లాం పాషకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.**అస్లాం సార్ మరణం మండలానికి తీరని లోటు: మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు.**గుండెపోటుతో మరణించిన మొహమ్మద్ అస్లామ్ పాష మరణం మండల ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్ ఘనంగా నివాళులర్పించారు. **అస్లాంపాష మరణం పత్రిక రంగానికి తీరని లోటు: లిడి ఎం జే రాష్ట్ర కార్యదర్శి బొడ్డు అశోక్..**సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ అస్లాం పాషా మరణంసిపత్రిక రంగానికి తీరనిలోటని డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. గుండెపోటుతో మరణించిన పాష పత్రికా రంగానికి నాల్గు శతాబ్దలపాటు సేవలు అందించారని, జీవించుకోలేకపోతున్నామని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పాషా సార్ పార్తివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కిసాన్ సేల్ కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, బిసి రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ యాలాద్రి, కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్.రత్నపురపు యాకయ్య,ఆకుల కొమురెల్లి సట్ల యాకయ్య, తదితరులు నివాళులర్పించారు.

# కార్తీక మాసం వేములవాడ రాజన్న దర్శనం

**● రాజరాజేశ్వరి గోమాత విఘ్నేశ్వర పూల దీపాలంకరణతో దార్మిక సేవా బృందం**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్1:** ధార్మిక భక్తి ప్రచారకులు దాస్యం రంగనాథ స్వామి నర్సంపేట వరంగల్ జిల్లా బాధ్యులు కుటుంబ సభ్యుల తో బాధ్యులు వేములవాడ రాజన్న దర్శనం చేసుకున్నారు. వి6 న్యూస్ వాక్యాత, పల్లవి టివి యాంకర్ యశోద ఆలయ దర్శనం చేసుకొన్నారు.రోజుకు లక్షల మంది దర్శనం చేసుకుంటూ కోడె మొక్కులు కూడా చేసుకుంటున్నారని ఈ సందర్బంగా గర్బాలయంలో భక్తుల దర్శనం వారి వారి కోరికలు నెలవై పునర్దర్షణం చేయనుకుంటున్నామని వారి వారి మాటల్లో చెప్పారు. దర్శనం మున్ముందు గా కార్తీక అమావాస్య చివరి రోజున కోనేరు లో బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపాలే దీపాలు అని హారతి తీసుకొని మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.చివరగా ఆలయ దర్శనం వల్ల శుభం చేకూరుతుందని యశోద చెప్పారు.సేవకు వచ్చిన మహిళ బృందం సభ్యులు రాజన్న రాజేశ్వరి విఘ్నేశ్వర వినాయక ఓమ్ నమశ్శివాయ అని దీపాలంకరణ చేశారు.

# గ్యాస్ డీలర్ల ఆధ్వర్యంలో గ్యాస్ వాడకందారులకు వంటల పోటీలు

**● మన వంటగది మన భాద్యత నినాదంతో మహిళలకు వంటల పోటీలు**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్1:** ప్రభుత్వం రంగ ఆయిల్ కంపనీలు ఐఓసియల్, హెచ్పిసీయల్,బిపిసియల్ తమ వంట గ్యాస్ వాడకందారులకు "మన వంటగది మన భాద్యత" అనే నినాదంతో దేశ వ్యాప్తంగా అయా జిల్లా కేంద్రాలలో మహిళలకు వంటల పోటీలను నిర్వహించింది.ఇందులో ముఖ్యంగా వంట చేసేటప్పుడు గ్యాస్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పరిశుభ్రత,గ్యాస్ వడేప్పుడు ఏమి చేయాలి ? ఏమి చేయకూడదు అనే అంశాలను న్యాయనిర్ణేతలు పరిశీలించారు.కరీంనగర్ పట్టణంలోని గాయత్రి వేడుకల మందిరంలో నేడు ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఐఓసియల్ కరీంనగర్ ఒకటి విక్రయ అధికారి మిట్ట మహేశ్ మాట్లాడుతూ... ఏల్పీజి వాడకంలో ఎలాంటి ప్రమాదం జరుగకుండా వుండలన్నదే ప్రభుత్వ నినాదమని అన్నారు.అందుకే మన వంటగది మన భాద్యత అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఈ వంటలపోటీలను వివిధ ఆయిల్ కంపనీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.వంటగది భద్రత కొరకు ఐదు మంత్రాలు పాటించాలని అవే సిలిండర్ తీసుకునేటప్పుడు ప్రీ డెలివరీ చెక్,స్టౌ ప్లాట్ఫాంపై వుంచడం,వంటపని తరతవా రెగ్యులేటర్ ఆప్ చేయడం, లీకేజి జరిగినప్పుడు 1906 టోల్ ఫ్రీ నంబరును ఫిర్యాదు చేయడం, ఎల్లప్పుడూ సురక్ష రబ్బరు ట్యూబ్ వాడడం ముఖ్యాంశాలుగా గుర్తించాలని కోరారు.సీనియర్ ఏల్పీజి డీలర్ హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ అధినేత పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ... ఏల్పీజి పట్ల కస్టమర్లకు అవగాహన కల్పించేందుకు గత ఎప్రిల్ నుండి బియస్సి ప్రాథమిక భద్రతా తనిఖీల పేర డెలివరీ సిబ్బంది ఎనమిది అంశాలతో కూడిన ప్రశ్నావళి ద్వారా ఇంటింటికి తిరిగి భద్రతా తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు.ఇది పూర్తిగా ఉచితమని తెలిపారు.కస్టమర్లు విధిగా సురక్ష రబ్బరు ట్యూబు మార్చుకోవాలని దాని కాలపరిమితి ఐదు సంవత్సరాలు,190 రూపాయల ట్యూబు 150 రూపాయలకే అందిస్తున్నామని తెలిపారు.ప్రశాంత్ ఎంటర్ప్రైజ్ బాగస్వామిని ప్రభుత్వ రంగ ఆయిల్ కంపనీలు ఇచ్చిన పిలుపు మేరకు మన వంటగది మన బాధ్యత కార్యక్రమం ద్వరా నిర్వహించిన ఈ పోటీలకు స్పందించ హాజరయిన మహిళను అభినందనలు తెలిపారు. ఐఓసియల్ సౌజన్యంతో చక్కని అవకాశం యిచ్చిన అధికారులను అభినందించారు.తెలంగాణ ఏల్పీజి ఉపాధ్యక్షుడు హరిక్రిష్ణ గ్యాస్ ప్రమాదాలు జరగకుండా కస్టమర్లకు అవగాహన కల్పించే చొరవ డెలివరీ సిబ్బంది తీసుకోవాలని సిలిండర్ల జారీచేసేప్పుడు ప్రాథమిక డెలివరీ చెక్ నిర్వహించాలని కోరారు.స్థానిక ప్రశాంత్ ఇండేన్ డీలర్ బొమ్మ రాధక్రిష్ణ కార్యక్రమ ప్రాధాన్యత వివరించారు.ఈ కార్యక్రమంలో కల్యాణి హిరికిషన్ నేదునూరి, మునిపల్లి పణిత,చైతన్య ఫారెస్ట్ అఫీసర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి గ్యాస్ వాడకంలో నియమాలను పాటించిన ఒకటి,రెండు, మూడు బహుమతులకు ఎంపిక చేశారు.పుష్కరిణి,రమాదేవి, సునితలను ప్రథమ,ద్వితీయ,త్రుతీయ బహుమతులకు ఎంపిక చేసి అందచేసారు.పోటీలలో పాల్గొన మహిళకలకు వంటగ్యాస్ స్టౌ ప్రోత్సహకంగా ప్రశాంత్ గ్యాస్ అందించింది.సీనియర్ డీలర్లు దీన్ దయల్,రాజిరెడ్డి,అంజయ్య,జగన్‌రాము, మల్లేశం,సర్ధార్ సింగ్ రాజు,సమ్మక్క,సీనియర్ కస్టమర్ రమేశ్, స్టాఫ్ పవన్,దేవేందర్,సాయి,మనోజ్ ప్రభు, శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక భద్రతా తనీకీలు ఎక్కువగా నిర్వహించిన డెలివరీ సిబ్బందికి మెమొంటోలు అందచేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటనకు అన్ని ఏర్పాట్లుకు రంగం సిద్ధం...



**తొలి అక్షరం/పెద్దపెల్లి, డిసెంబర్ 01 :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లాలో డిసెంబర్ 4న పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ తో కలిసి సన్నాహక సమావేశానికి హాజరైన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...

# కేజీబీవీ ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర బృందం

**తొలి అక్షరం/టేకుమట్ల, డిసెంబర్ 1:** టేకుమట్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ) ఆదివారం రోజున రాష్ట్ర బృందం విశ్వేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ సిబ్బంది, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పౌష్టిక ఆహారం, రోజువారి మెను, స్టాక్ రిజిస్టర్ , కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, టాయిలెట్స్ రన్నింగ్ వాటర్, స్కూల్ క్యాంపస్, ఆహార నిల్వలు, కూరగాయలు, వంట సామాగ్రి, పిల్లలకు వడ్డించే భోజనాన్ని స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలు, హెల్త్ చెకప్, భోజనం విషయాలపై పిల్లలను ఆరాతియాగ బాగున్నాయని చెప్పడం జరిగినది. 10వ తరగతి విద్యార్థులతో వారి యొక్క స్టడీ గురించి కాసేపు ముచ్చటించడం జరిగినది. సిబ్బందికి పలు సూచనలు చేసి ఎప్పుడు ఇలాగే శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజేందర్, సెక్రీరియల్ ఆఫీసర్ రాజగోపాల్, ఎఫ్ ఏ ఓ మధుసూదన్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న , టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన విజయోత్సవ విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్1:** ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని సుబేదారి ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది పాలనపై విద్యార్థిని,విద్యార్థుల చేత నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ఉత్తమ ప్రతి కనభర్చిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ఎమ్మెల్యే మూమెంటో శిల్డ్ లను అందించారు.విద్య,వైద్యం,వ్యవసాయం,పారిశ్రమాక అభివృద్ధి లక్ష్యంగా గడిచిన ఏడాది కాలంగా ముఖ్యమంత్రి,మంత్రులు,ఎమ్మెల్యే లు త్రికరణ శుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.వ్యాస రచనలో పూర్వ వరంగల్ చరిత్ర,అభివృద్ధి అంశాలను కూడా పొందుపరాచాలని జిల్లా విద్య శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఉన్నతమైన




ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిచేందుకు గౌ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.గడిచిన ఏడాదికాలంలో ప్రజా ప్రభుత్వం వరంగల్ జిల్లాలో చేసిన అభివృద్ధి,గతంలో కంటే మెరుగైన ఫలితాలు రావడం పట్ల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విద్యార్థులకు కూడా అభివృద్ధిలో ఉండే మార్పులు తెలియచేయాలని సూచించారు.మన వరంగల్ కేంద్రంలో ఉన్న సైన్స్ సెంటర్ ను సుమారు 10 కోట్ల అభివృద్ధి (పునరుద్ధరణ) చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించి,వైజ్ఞానిక విద్యను అందించడానికి ముందుకు వస్తుంది అని తెలిపారు.మన ప్రభుత్వం అన్ని రంగాలకు పెద్దపీట వేస్తున్నది కాబట్టి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారుడు భూక్యా ప్రవీణ్ నాయక్‌కు ఘన నివాళి

- లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో
- తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు

**తొలిఅక్షరం/డోర్నకల్/మరిపెడ. డిసెంబర్ 1:** మలి దశ ఉద్యమంలో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనతోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, మా నీళ్ళు, మా నిధులు మాకే కావాలని కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నడుం బిగించి దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు లాంటి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని అసువులు బాసిన భూక్య ప్రవీణ్ నాయక్ గారి త్యాగాన్ని గుర్తుచేసుకొని ఆయన వర్ధంతి సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక డోర్నకర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి బాణోత్ ప్రవీణ్ నాయక్ గారి ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న లంబాడీల ఐక్యవేదిక ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్ గారు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ గారు 2009 సంవత్సరంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత గౌరవ కల్వకుంట్ల చంద్ర శేఖర్ గారు తెలంగాణ సాధన కోసం ఆమరణ నిరహార దీక్ష ను మొదలు పెట్టడం జరిగింది. దాంతో ఉలిక్కిపడిన అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దానిని అణిచి వేయడానికి కల్వకుంట చంద్ర శేఖర్ రావు గారిని దీక్ష స్థలం నుండి అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించడం జరిగింది అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా సాధనకు అడుగడుగున అడ్డుపడుతున్న తీరును చూసి తీవ్ర కలత చెంది తన చావుతోనైన రాష్ట్రం సిద్దించాలని పూనుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామం గొప తండకు చెందిన భూక్య ప్రవీణ్ నాయక్ ఆత్మర్పణ బలిదానం చేసుకొని అసువులు బాయడం జరిగింది. దీనితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి ప్రజలందరూ రోడ్లమీడికి వచ్చి తమ నిరసన గళంను వినిపించి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం మొదలుపెట్టడం జరిగింది. అయన త్యాగానికి గుర్తుచేసుకొని మలి దశ తెలంగాణ ఉద్యమానికి తన చావుతో ఊపిరి పోసిన రోజును యాది చేసుకొని నేడు లంబాడీల ఐక్యవేదిక




రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళిలు అర్పించడం జరిగింది అనంతరం లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్ గారు మాట్లాడుతూ మనం ఈరోజు అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ చేసిన త్యాగనికి గుర్తుచేసుకొని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒక బంజారా బిడ్డగా ఒక తెలంగాణ బిడ్డగా ఆయన కలలు కన్నా తెలంగాణ ఇంకా ఈ రాష్ట్రంలో రాలేదని మేము భావిస్తున్నమన్నారు... అప్పటి ఆంధ్ర పెత్తందారుల చేతుల నుంచి ఈరోజు మరల రెడ్డి దొరలు, వెలమ దొరల చేతిలో బందీ అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి పల్లె ప్రకృతి వనాలు, హరితహారాల పేరిట, రైతు వేదికల పేరిట,, ప్రాజెక్టుల పేరు మీద, పరిశ్రమల పేరు మీద ఇతర కారణాలను భుచిగా చూపించి గిరిజన బంజారా వ్యవసాయ



రైతుల భూములను లాక్కొవడం జరిగింది.. ఉన్న కొద్దీ భూమి కూడా ప్రభుత్వం లాక్కోవడంతో పొట్టతిప్పల కోసం కట్టుబట్టలతో పెద్దపెద్ద పట్టణాలకు వలస వెళ్లి అడ్డ కూలీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు అనంతరం లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ గారు మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లాంటి పరిశ్రమలు పెట్టి ఎంతోమందిని నిరాశ్రయులను చేసి వారి భూమిని తీసుకుని ఇప్పటికి పది సంవత్సరాలు అవుతున్న వారికి సరిగ్గా ఇండ్లు కట్టించలేని పరిస్థితి అలాగే భూములు కోల్పోయిన రైతులకు ఇంకా పరిహారం ఇంకా అందకపోవడం అలాగే వారికి ఇస్తానన్న ఉద్యోగాలు ఇంకా నియామక పత్రాలు ఇవ్వకపోవడం అలాగే వారి అభివృద్ధికి కేటాయించిన డబ్బులు దారి మల్లడం మనం చూస్తూ ఉన్నాం ఇప్పటికైనా వాటిపైన సరియైన విచారణ జరిపి ఈ నిర్వాసితుల పేరిట అభివృద్ధికి వాడాల్సిన నిధులను దేనికైనా మళ్లించి ఉంటే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని లంబాడీల ఐక్యవేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ గారు, మండల కో-ఆర్డినేటర్ గుగులోత్ దేవేందర్ నాయక్, మండల ఇంఛార్జి దేవేందర్ నాయక్, జిల్లా విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గుగులోత్ బాసు నాయక్, మండల జాయింట్ సెక్రెటరీ ధరావత్ రాజేష్ నాయక్ నాయక్, మండల స్టూడెంట్ వింగ్ కోఆర్డినేటర్ వెంకటేష్ నాయక్, గ్రామ స్టూడెంట్ వింగ్ కోఆర్డినేటర్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చలో మాల సింహ గర్జనకు బయలుదేరిన మండల మాలలు

- మాలల ఐక్యతను చాటి చెప్పాలి: రాష్ట్ర నాయకులు గుండాల భిక్షం

**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 01:** మాల సింహ గర్జనకు మండలం నుండి సుమారు 100 మంది ఈ సభకు బయలుదేరినట్లు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుండాల బిక్షం ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వ హించన 'మాలల సింహ గర్జన' సభకు లక్షలాదిగా బయలుదేరి వెళ్లారు. ఎస్సీ వర్గీ కరణ చేయడానికి వీల్లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 341 చెబుతుండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేసి, ఎస్సీలను రా జ్యాధికారానికి శాశ్వతంగా దూరం చేసేందుకు కుట్రలు పన్నుతు న్నాయని అన్నారు. ఎస్సీ వర్గీ కరణ వల్ల మాలల అస్తిత్వానికి భంగం కలుగుతుంద న్నారు. భవిష్యత్ తరాల కోసం మాల లంతా ఐక్యంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమబాట





పట్టా లని పిలుపు నిచ్చారు. లేనిపక్షం లో భవిష్యత్ తరాల మాల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాలల సింహగర్జన సభకు ప్రతి మాల కుటుంబం నుంచి ఇంటికి ఇద్దరు చొప్పున అన్ని గ్రామాల నుండి నుండి 100 మంది మాలలు బయలుదేరినట్లు తెలిపారు రాష్ట్రంలో మాలలు తక్కువ లేరన్న నగ్నసత్యాన్ని ప్రపంచానికి చాటాలని పిలుపు నిచ్చారు. తన స్వార్ధ ప్రయోజ నాల కోసం మంద కృష్ణ మను వాదులకు మాదిగ జాతిని తాకట్టు పెట్టారని ధ్వజ మెత్తారు. ఎస్సీలు భవిష్యత్లో ఇంకెప్పుడూ రాజ్యాధికారంలోకి రాకుండా మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టారని ఆరోపించారు. డిసెంబర్ ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహగర్జన సభలో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండ లాలతో పాటు ప్రతి గ్రామం, ప్రతి పల్లె, పంచాయితీ నుండి ప్రతి కుటుంబంలో ఇద్దరు చొప్పున తరలి వెళ్లారు మాలల శక్తిని ప్రదర్శించా లని మాల కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బేతమల్ల రమేష్, వెంకన్న, భద్రయ్య, శంకర్, మహిళలు మంజుల, సువాసిని, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్కూలు యూనిఫామ్ కుట్టు పనిని మేరు సంఘాలకే ఇవ్వాలి

- మేరు కులస్తులను బిసి-డి నుంచి బీసీ ఏలోకి మార్చాలి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబరు 1:** వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్ మేరుమేరు సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం లో వరంగల్ ఎల్లంబజార్ లోని మేరు భవన్( శ్రీరామ మేరు భజన మందిరం ) లో జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు మాట్లాడుతూమేరు కులస్తులు చాలా బీదరికంలో ఉన్నారని, తమ కులవృత్తి అయిన టైలర్ పని పై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాల ద్వారా మేరు కులస్తులకే ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. మేరు కులస్తులు టైలర్ పనిలో కంటి సమస్యలు ఎదుర్కొంటున్నందున 50 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని, నిరుపేద మేరు కులస్తులకు ప్రభుత్వం జుకీ, పెద్ద మేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని, మేరు కులాన్ని బీసీ డీ నుంచి బిసి ఎ లోకి మార్చాలని కోరారు. వరంగల్ లోని టెక్స్టైల్ పార్కులో మేరు కులస్తులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మేరు టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని,ప్రభుత్వం బ్యాంక్ ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, వరంగల్ జిల్లాలో మేరు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా వరంగల్ జిల్లా మేరు సంఘం ముఖ్య సలహదారులుగా సంఘు రాజయ్య స్వామి,బోలకొండ రవితేజ,గట్ల నాగేశ్వర్ రావు ల ను, జిల్లా లీగల్ అడ్వైజర్ గా రాయబారపు భిక్షపతి నినియమించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మేరు సంఘం ప్రధాన కార్యదర్శి



దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, నందగిరి రజినీకాంత్, పెండ్యాల శ్రీధర్, కార్యదర్శులు గట్ల కృష్ణ, సంఘ సంజీవ, రామగిరి యాదగిరి, అడప నరసింగరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కర్నె రవీందర్, రామగిరి గురునాథ్, సోమశివకుమార్, వరంగల్ పట్టణ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఓడపల్లి వీరన్న, గూడూరు బాలాజీ, వరంగల్ మండల అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు సోమ మధుకర్, బోలకొండ కృష్ణ ,మహిళా కోశాధికారి సోమ లక్ష్మి , వరంగల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సుధాకర్, కర్నే వాసుదేవ్ , ఓడపల్లి ప్రభాకర్, వోడపల్లి సర్వేశ్వర్, సోమ అశోక్, నోముల లక్ష్మణ్ లు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**తొలిఅక్షరం/జగిత్యాల, డిసెంబర్ 1:** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు,సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారంఅందించాలనిసూచించారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలిఅక్షరం/కురవి, డిసెంబర్ 1 :** ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ , కురవి మండల కేంద్రంలోని ఆశ్రమ హై స్కూల్ బాలికలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల్లో చదువుపట్ల ఆసక్తి కలిగేలా బోధన చేపట్టాలని, హాస్టళ్లలో ని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. చుట్టూ పరిసరాలను పరిశు భ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## వసతి గృహాలను సందర్శించిన బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్



**తొలిఅక్షరం/చిట్యాల, డిసెంబర్ 1:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని చిట్యాల , మొగుళ్ళ పల్లి మండలాల్లోని మహాత్మ జ్యోతిరావు పూలే, గురుకుల కస్తూరిబా పాఠశాల మరియు ఎస్సీ, బిసి వసతి గృహాలను సందర్శించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు వసతి గృహాలు సమస్యల నిలయాలుగా మారినాయి. విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని సరైన సానిటేషన్ లేక దుప్పట్లు లేక చలికి ఇబ్బంది పడుతున్నారు. కెసిఆర్ గారు పాలనలో ఒక వెలుగు వెలిగిన గురుకులాలను. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాడి శ్రీకాంత్, కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.